

నేడు ఓటర్ల నమోదు

నెల్లూరు :జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో నేడు ఓటర్ల ప్రత్యేక నమోదు కార్య క్రమం జరుగుతుందని, ఓటు హక్కు లేనివారు తమ ఓటు నమోదు చేసు కోవాలని కలెక్టర్ ఎం. హరినారా యణన్ తెలిపారు. శనివారం ఆయన స్థానిక డి డబ్ల్యూ కళా శాలలోని 120,121, 123, 124,125,127 పోలింగ్ బూత్‌లలో ఓటర్ల ప్రత్యేక నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఓటు హక్కు లేనివారు పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఫారం -6 పూర్తి చేసి ఓటరుగా నమోదు కావాల న్నారు.

ఓటు నమోదు చేసుకుంటున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

ఓటు నమోదు చేసుకున్న కలెక్టర్

స్థానిక డికె డబ్ల్యూ కళాశాలలో ఓటర్ల స్పెషల్ క్యాంపెయిన్ పరిశీలనకు వచ్చిన కలెక్టర్ ఓటరు జాబితాలో తన కుటుంబ సభ్యుల పేర్ల నమొదు చేసుకొనేందుకు అవసరమైన ఫామ్ -6 ను బిఎల్ఒకు అంద జేశారు. ఆర్ఐ ఓ శ్రీనివాసరావు తహశీల్దార్ సోమ నాయక్, ప్రిన్సిపల్ హరి పాల్గొన్నారు.

'మిచాంగ్' తుపాన్ భయం..!

భారత వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో నెల్లూరు జిల్లాలో అదికారులు రెడ్ అలెర్ట్ ప్రకటించారు. వాయుగుండం తీవ్ర తుపాన్‌గా మారిన నేఫథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. శనివారం ఉదయం నుంచి జిల్లా వ్యాపితంగా ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు జిల్లా రైతులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తీవ్ర కరువు నేపథ్యంలో ప్రస్తుతం కురుస్తోన్న వర్షాల తమకు ఉపయోగంగా ఉంటుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్ల వద్దని అధికారులు సూచనలు చేశారు. పోలీసు అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మిచాంగ్ తుపాన్‌పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్‌పి తిరుమలేశ్వరరెడ్డి కోరారు. సోమవారం విద్యా సంస్థలకు కలెక్టర్ హరినారాయణన్ సెలవు ప్రకటించారు.

- అధికారులు అప్రమత్తం
- మూడ్రోజులు భారీ వర్షాలు
- మత్స్యకారుల వేట నిషేదం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

మిచాంగ్ తుపాన్ నేపథ్యంలో జిల్లాంతటా అధికారులు రెడ్ అలెర్ట్ చేశారు. బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడనం, తుపాన్‌గా మారింది. దీనికి మిచాంగ్‌గా నామకరణం చేశారు. రెండు, మూడు రోజుల నుంచి ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. శనివారం జిల్లా వ్యాపితంగా దఫ, దఫాలుగా వర్షం పడింది. నెల్లూరు నగరంతోపాటు, అన్ని మండలాల్లోనూ జోరువాన కురిసింది. ఈ వర్షాల ఇప్పటి వరకు ఎలాంటి నష్టం జరగలేదు. కోవూరు, విడవలూరు, కొడవలూరు ప్రాంతాల్లో నారుమళ్లు నీట మునిగాయి. వర్షాలు మరో రెండు, మూడు రోజులు ఇలానే కొనసాగితే మాత్రం రైతులకు నష్టం జరిగే అవకాశాలున్నాయి. మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని అధికారులు సూచన చేశారు. నెల్లూరునగరంలోని పలు ప్రాంతాల్లో వర్షపు నీరు చేరింది. డ్రెయినేజీ రోడ్ల మీదకు వచ్చాయి. శనివారం సాయంత్రం కలెక్టరేట్ లోని ఎస్.ఆర్. శంకరన్ హాల్లో ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 3 నుంచి 5వ తేదీ వరకు జిల్లాపై తుపాన్ ప్రభావం ఉంటుందన్నారు.

ఆదివారం మధ్యాహ్నం నుంచి వర్షంతో పాటు గాలి కూడా వీచే అవకాశం ఉందని వాతవరణ శాఖ హెచ్చరికలు చేసిందన్నారు. 4వ తేదీ సోమవారం భారీ స్థాయిలో వానలు కురుస్తాయని, ఈ నేపథ్యంలో భారత వాతావరణ శాఖ జిల్లాకు రెడ్ ఎలర్ట్ ప్రకటించిందన్నారు. తుపాన్ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలో ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా నివారించేందుకు జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామన్నారు. ముందస్తు చర్యల్లో భాగంగా రెవెన్యు, విద్యుత్, ఇరిగేషన్, పంచాయతీ రాజ్, పౌర సరఫరాలు, తదితర లైన్ డిపార్ట్మెంట్స్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. కలెక్టరేట్లో ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి 1077 కాల్ సెంటర్ 24 గంటలు పనిచేసేలా సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. క్షేత్రస్థాయిలో తుపాన్ ఎదుర్కొనేందుకు అన్నీ శాఖల సిబ్బందిని సమాయత్తం చేయడంతో పాటు డివిజన్ కేంద్రాల్లో కూడా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వివరించారు. తుపాన్ హెచ్చరికల నేపథ్యంలో తుపాన్‌కు ముందు, తుపాన్ కు తరువాత తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సముద్ర తీర ప్రాంతాలున్న కలెక్టర్లకు స్పష్టమైన సూచనలు, ఆదేశాలిచ్చామన్నారు. ముందస్తు చర్యల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా సోమవారం విద్యాసంస్థలకు సెలవు ప్రకటించామన్నారు. పోలీసులను ఎస్‌పి తిరుమలేశ్వరరెడ్డి అప్రమత్తం చేశారు. పోలీసు కంట్రోల్ రూము ఏర్పాటు చేశారు. 9392903413 కి ఫోన్ చేయవచ్చునని తెలిపారు. ముందుస్తుచర్యల్లో భారంగా ప్రత్యేక పోలీసు బలగాలను సిద్ధం చేశారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులకు సెలవులను రద్దు చేశారు.

మత్స్యకారులు వేటకు వెళ్లవద్దు..!

నేటి నుంచి 5వ తేదీ వరకు చేపల వేటకు వెళ్లకుండా సముద్ర తీర ప్రాంత మత్స్యకారులను,పెన్నా నది పరీవాహక ప్రాంతంలో ఉండే మత్స్యకారులను అప్రమత్తంగా ఉంటాలని కలెక్టర్ హరినారాయణన్ కోరారు. ఒక వేళ ఎవరైనా వేటకు వెళ్లినా తిరిగి రావాలన్నారు. తుపాను నేపథ్యంలో ఈ నెల 5 వ తేదీ వరకు అత్యవసర పరిస్థితుల్లో తప్ప ప్రభుత్వ సిబ్బందికి ఎటువంటి సెలవులు ఇవ్వరాదని, ఎవరు కూడా హెడ్ క్వార్టర్ దాటి వెళ్లరాదని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. పౌర సరఫరాల శాఖ, మార్కెటింగ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి నిత్యావసర సరుకులు అవసరమైన మేరకు సిద్ధం చేసుకునేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. జిల్లాలో ఉన్న రెండు ప్రధాన జలాశయాలు సోమశిల ప్రాజెక్టు, తెలుగుగంగ రిజర్వాయర్లు ఇంకా ఎక్కువ ఇన్ ఫ్లో తీసుకునే సామర్థ్యం ఉందని తెలుపుతూ, అయినప్పటికీ అప్రమత్తంగా ఉండేలా సంబంధిత ప్రాజెక్టుల ఇంజనీరింగ్ అధికారులను కోరామన్నారు. ప్రజలకు అవసరమైన తాగునీటికి ఇబ్బంది లేకుండా ముందస్తుగా ఓవర్ హెడ్ ట్యాంకులను నింపేలా ఆర్.డబ్ల్యు.ఎస్. అధికారులను అప్రమత్తం చేశామన్నారు. వైద్య సేవలకు అంతరాయం కలగకుండా అన్నీ ప్రభుత్వ ఆసుపత్రుల్లో జనరేటర్లను, డీజిల్ ను అవసరం మేరకు సిద్ధంగా ఉంచుకునేలా చర్యలు తీసుకున్నామన్నారు.

కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు

ప్రజాశక్తి-నెల్లూరు :తుపాన్ హెచ్చరికలు నేపథ్యంలో నేడు జిల్లాలోని 7 విద్యుత్ డివిజన్‌లలో 7 కంట్రోల్ రూమ్స్, ఏడుగురు నోడల్ ఆఫీసర్లను నియమించినట్లు విద్యుత్ శాఖ్ సూపరింటెంటింగ్ ఇంజినీర్ వి.విజయన్ తెలిపారు. ఆ ఏడు కంట్రోల్ రూమ్స్ 24 గంటలు పనిచేస్తాయన్నారు. కంట్రోల్ రూమ్, నెంబర్లను వెల్లడించారు. నాయుడుపేట, గూడూరు, నెల్లూరు రూరల్, నెల్లూరు నగరం, కోవూరు, కావలి, ఆత్మకూరు ఏరియాల్లో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేశామన్నారు.

4న 'స్పందన' రద్దు

ప్రజాశక్తి-నెల్లూరు :తుఫాను కారణంగా జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నందున సోమవారం జిల్లాలో జరగాల్సిన జగనన్నకు చెబుదాం (స్పందన)రద్దు చేసినట్లు కలెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు గమనించాలని కోరారు.

విద్యా సంస్థలకు సెలవు

తుపాన్ నేపథ్యంలో ఐఎండి హెచ్చరికలు చేసిన కారణంగా 4వ తేదీ సోమవారం జిల్లాలోని అన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటించినట్లు కలెక్టర్ ఎం. హరి నారాయణన్ ఒక ప్రకటనలు తెలిపారు. ఈ మేరకు జిల్లా మండల విద్యాశాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

ఓటరు జాబితా పరిశీలన

ప్రజాశక్తి-కందుకూరు : ఓటర్ వెరిఫికేషన్ సందర్భంగా మండలంలోని కరేడు పంచాయతీ అలగాయపాలెం గ్రామంలో ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులపై బిఎల్ఒతో మాట్లాడి వివరాలను టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు తెలుసుకున్నారు. క్లస్టర్ ఇన్‌ఛార్జి పి శ్రీనివాసులు, యూనిట్ ఇన్‌ఛార్జి బాలమురళి ఆయన వెంట ఉన్నారు.

వరి పొలాలు పరిశీలన

ప్రజాశక్తి-కందుకూరు :మండలంలోని మోపాడు గ్రామంలో మండల వ్యవసాయాధికారి వి రాము శనివారం రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించారు. రబీ సీజన్లో రైతులకు కావాల్సిన ఎరువుల స్టాకును, వివిధ రికార్డులను పరి శీలించారు. తదుపరి రైతులకు గ్రామ వ్యవసాయ సహాయకులు అన్ని రకాల ఎరువులు అందు బాటులో ఉంచాలని సూచించారు. తదుపరి వరి పొలాలను పరి శీలించి రబీ సీజన్లో పంట నమోదు చేసుకునేందుకు (ఇ కర్షక్‌లో) యాప్ అన్ని రైతు భరోసా కేంద్రాలలోగ్రామ వ్యవసాయ సిబ్బంది దగ్గర సిద్ధంగా ఉందన్నారు.

ఓటర్ల నమోదు

ఫిర్యాదులపై క్షేత్ర స్థాయి పరిశీలన

ప్రజాశక్తి -నెల్లూరు :ఓటరు జాబితాపై రాజకీయ పక్షాల నుంచి వచ్చిన ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి ఈసి నిబంధనలు పాటించి పరిష్కరించాలని జిల్లా ఎన్నికల పరిశీలకులు పి. భాస్కర్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ఫోటో ఓటరు జాబితాల సంక్షిప్త సవరణ-2024 కార్యక్రమానికి సంబంధించి ఆయన జిల్లా ఎన్నికల అధికారి యం.హరి నారాయణన్‌తో కలిసి జిల్లాలోని వివిధ నియోజ కవర్గాల ఈఇఆర్‌ఒలు గుర్తింపు పొందిన వివిధ రాజ కీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. తొలుత కలెక్టర్ ఎం హరి నారా యణన్, జిల్లాలో చేపడుతున్న ఫోటో ఓటరు జాబితాల సంక్షిప్త సవరణ-2024 వివరాలను తెలుపుతూ, జిల్లాలో 4 రెవెన్యూ డివిజన్లు, 38 మండలాల పరిధిలో తిరుపతి పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలో 1 అసెంబ్లీ నియోజక వర్గం, నెల్లూరు పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలో 7 అసెంబ్లీ నియోక వర్గా లు మొత్తం 8 నియోజక వర్గాలు ఉన్నాయన్నారు. ఓటర్ల జాబితాల సవరణ షెడ్యూల్ ప్రకారం గత నెల 27 నాటికి ముసాయిదా జాబితాలు ప్రకటించినట్లు తెలిపారు. జిల్లాలో 2317 పోలింగ్ కేంద్రాలు గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. వాటిలో అవసరమైన మౌలిక వసతులు కల్పించుటకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం రోల్ అబ్జర్వర్ పి. భాస్కర్ మాట్లాడుతూ, ఎన్నికల సంవత్సరం కాబట్టి ఫోటో ఓటర్ల జాబితాల సంక్షిప్త సవరణపై ప్రత్యేక దష్టి సారించాలన్నారు. నిజమైన ఓటర్లను నమోదు చేయాలన్నారు. వివిధ రాజకీయ పక్షాల నుంచి వచ్చిన ఫిర్యాదులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి ఈసీ నిబంధనలు పాటించి పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్ల జాబితాలపై సూచనలు తెలిపారు. జాయింట్ కలెక్టర్ ఆర్. కూర్మనాథ్, నెల్లూరు మున్సిపల్ కమిషనర్ వికాస్ మర్మత్, కందుకూరు సబ్ కలెక్టర్ శోభిక, అసిస్టెంట్ కలెక్టర్ సంజన సింహ, నెల్లూరు, కావలి, ఆత్మకూరు ఆర్‌డిఒలు మాలోల, శీనానాయక్, మధులత, నుడా విసి టి.బాపి రెడ్డి, తెలుగు గంగ స్పెషల్ కలెక్టర్ చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ప్రేమ కుమార్, వైసిపిప్రతినిధులు సురేంద్ర బాబు, టిడిపి ప్రతినిధులు భువనేశ్వర ప్రసాద్, బిజెపి ప్రతినిధులు శ్రీనివాస్, బిఎస్‌పి ప్రతినిధులు శ్రీరామ్, కాంగ్రెస్ ప్రతి నిధులు బాలసుధాకర్, ఆప్ ప్రతినిధులు ధరణీ కుమార్ ఉన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

ఘనంగా లక్ష దీపోత్సవం

ప్రజాశక్తి-నెల్లూరు

వైసిపి జిల్లా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, టిటిడి ఢిల్లీ స్థానిక సలహా మండలి ఛైర్‌పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శనివారం రెండో రోజు కార్తీక మాస లక్ష దీపోత్సవాలు ఘనంగా నిర్వహించారు.వ ంండపం వద్ద ఏర్పాటు చేసిన యాజశాలలో రుద్ర హోమం నిర్వహిం చారు. వేదికపై ఏర్పాటు చేసిన సుబ్రహ్మణ్యస్వామి వారికి 108 మంది దంపతులు పంచ బిల్వార్చన కార్యక్రమం పూర్తి చేశారు. అనంతరం లక్ష్మీ కుబేర హోమం శాస్త్రోక్తంగా చేపట్టారు. ఈ కార్యక్రమాలకు అతి థులుగా వెంకటగిరి రాజ వంశీకులు సర్వజ్ఞ కుమార యాచేంద్ర, గూడూరు శాసనసభ్యులు వర ప్రసాద్ హాజరయ్యారు.

పూజలు నిర్వహిస్తున్న ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులు

పంటలను పరిరక్షించుకోవాలి

ప్రజాశక్తి-కందుకూరు : అధిక వర్షాలకు పంట నష్టపోకుండా తీసు కోవాల్సిన జాగ్రత్తల గురించి కందు కూరు వ్యవసాయ సహాయ సం చాలకులు పి.అనసూయ సూచించారు. ఈ నెల 3,4,5 తేదీల్లో తుఫాను మూలంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున సెనగ, పొగాకు, మిరప మినుము పైర్లు సాగు చేసే రైతులు వానల మూలంగా పొ లాల్లో నీరు నిలబడి ఆయా పంటలు దెబ్బతినే అవకాశముందన్నారు. ఈ నేపథ్యంలో గట్లు తెగ్గొట్టి నీరు బయటకు వెళ్లి పోయేటట్లుగా చూసుకోవాలని సూచించారు.

భవన నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరులోని కనిగిరి రోడ్డులో ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి" గుడి వెనక భాగంలో నూతనంగా నిర్మిస్తున్న అన్న ప్రసాద వితరణ భవనానికి కందుకూరుకు చెందిన దాసరి శ్రీనివాసులు భార్య మాధవిలతలు అన్నప్రసాద వితరణ భవన నిర్మాణం కోసం రూ 100116 విరాళం అందించారు.. అయ్యప్ప సేవా సంఘం కమిటీ సభ్యులు కెఎస్ వెంకటేశ్వర్లు, ఇస్కాల వెంకట నరసింహ ,నల్లబోతుల మురళి, మాదాల వెంకటేశ్వర్లు, కాటా చెంచురామయ్య, దాసరి.శ్రీనివాసులు, ఉన్నం.వీరాస్వామి ఉన్నారు.

నిత్యావసర వస్తువులు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. శనివారం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జె.సి.ఎస్ కోఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ హాజరై మాట్లాడారు. పేదల ఆకలి తీర్చేవిధంగా ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ సహాయ సహకారాలు అందిస్తోందన్నారు. సంస్థ అధ్యక్షుడు సాజిద్, సెక్రెటరీ షంషీర్, ట్రజరర్ హాఫీజ్, టౌన్ ఇంచార్జ్ అయూబ్ ఖాన్, షమ్ షఉద్దిన్ పాల్గొన్నారు.

సాకేత్ మృతిచెందిన గుంటను పరిశీలిస్తున్న నాయకులు

సాకేత్ కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

ప్రజాశక్తి -కందుకూరు : మండంలోని భీమవరం గ్రామపంచాయతీ పరిధిలోని సచి వాలయం -2 లో ఇంకుడుగుంట కోసం దాదాపు 15 అడుగులలోతు గుంటతీసి నాలుగు నెలలు గడుస్తున్నా నేటికీ వాటికి రక్షణ కవచనం ఏర్పాటు చేయకపోవడం ప్రభుత్వఅధికారుల నిర్లక్ష్యానికి ప్రత్యక్ష ఉదాహరణ అని నెల్లూరు పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఆరోపించారు . ఎస్‌టి మాదిగ కులానికి చెందిన శెట్టిపల్లి ఖాదర్ బాషా , మౌనిక దంపతుల రెండో కుమారుడు సాకేత్ సచివాలయం -2 ప్రాం గణంలోని ఇంకుడుగుంటలో పడి మరణించారన్నారు. ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యానికి సాకేత్ మరణంచి నేటికీ అయిదు రోజులు గడిచినా ప్రభుత్వ అధికారులు గానీ, స్థానిక శాసనసభ్యులు మానుగుంట మహీధర్‌రెడ్డి ఆనీ సాకేత్ కుటుం బస భ్యులను పరామర్శిం చక పోవడం బాధాకర మన్నారు. సాకేత్ కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరపున 20 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గం ఎస్‌సి సెల్ కార్యదర్శి దువ్వూరి రమేష్ చంద్ర, ఆలూరి ఆనందరావు ఉన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి : సిఐటియు

ప్రజాశక్తి-ఉలవపాడు

అంగన్‌వాడీలకు గ్రాట్యుటీ అమలు చేయాలని, వేతనాలను తెలంగాణ కన్నా అదనంగా పెంచాలని కోరుతూ ఈనెల 8 నుంచి నిరవధిక సమ్మె చేయనున్నట్లు ఎస్‌కె రెహనా బేగం పిలుపు నిచ్చారు. ఆత్మకూరు లోని సచివాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ఎపి అంగన్‌వాడీ ఉలవ పాడుప్రాజెక్టు సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.కె. రెహనాబేగం పాల్గొని మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే తెలంగాణ కంటే అదనంగా వేతనాలు పెంచుతామని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్న మాట నీటి మూటగా మిగిలిందన్నారు. 2002లో సుప్రీంకోర్టులో అంగన్‌వాడీలకు గ్రాట్యూటీ అమలు చేయాలని ఇచ్చిన తీర్పు మన రాష్ట్రంలో అమలు చేయడం లేదన్నారు. సమస్యల సాధన కై రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ సెంటర్ల న్నీ మూతవేసి డిసెంబర్ 8నుండి నిరవధిక సమ్మె చేయాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శిజి.వెంకటేశ్వర్లు, ప్రాజెక్టు కమిటీ గౌరవాధ్యక్షులు జీవీబీకుమార్‌లు మాట్లాడుతూ ఉలవపాడు ప్రాజెక్టు ఆఫీస్ వద్ద డిసెంబర్ 8 నుండి సమ్మె శిబిరాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. ప్రాజెక్టు కమిటీ అధ్యక్షురాలు సి.హెచ్. ఇందిరావతి అధ్యక్షత వహించినది. సమావేశంలో ఉలవపాడు మండల సిఐటియు కార్యదర్శి ఎస్.డి.గౌస్ భాషా తోపాటు అంగన్వాడీ లు కత్తి. బుజ్జమ్మ, మార్తమ్మ, కుమారి, శారదా, సుజాత,గీత, ప్రవీణ,తిరుపతమ్మ ,కోటేశ్వరి ఉన్నారు.

మాట్లాడుతున్న అంగన్‌వాడీ వర్కర్స్ అండ్‌హెల్పర్స్ యూనియన్ జిలా కార్యదర్శి ఎస్.కె. రెహనాబేగం

సమీక్ష నిర్వహిస్తున్న తహశీల్దార్ బ్రహ్మయ్య

తీరప్రాంత ప్రజలు అప్రమత్తం

ప్రజాశక్తి-ఉలవపాడు : తుపాన్ నేపథ్యంల భారీ వర్షాలు వరదలు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ ఆర్ బ్రహ్మయ్య పేర్కొన్నారు. శనివారం మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్, కందుకూర్ సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిధిలో తీర ప్రాంతాల్లో తగినముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపిడిఒ చెంచమ్మ, సిడిపిఒ విజయ కుమారి, వ్యవసాయ అధికారిని తిరుమల జ్యోతి, ఉద్యాన శాఖ అధికారులు జ్యోతి, విద్యుత్ శాఖ అధికారి శ్రీనివాసులు, ఏపీవో వెంకటేశ్వర్లు, హౌసింగ్ ఏఈ గౌస్ బాషా, వైద్య అధికారి కె శ్రీనివాసులు ఉన్నారు.

గుడ్లూరు : బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను ముందుకొస్తున్న పరిస్థితులలో గుడ్లూరు మండలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ సూర్య నారాయణ సింగ్ శనివారం హెచ్చరికలు జారీ చేశారు. పల్లపు ప్రాంతాల్లో నివసిస్తున్న వారు పటిష్టంగా ఉండే ప్రాంతాలకు తరలి వెళ్లాలన్నారు.

అభివృద్ధి పనుల్లో భాగస్వామ్యం కావాలి : మానుగుంట

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్, సీనియర్ నాయకుడు పాశం పాక నాటయ్య ఎంఎల్‌ఎ మానుగుంట మహీధరరెడ్డి సమక్షంలో వైసిపిలో శనివారం చేరారు. కందుకూరు ఎంఎల్‌ఎ క్యాంపు కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో పాకనాటయ్య వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఎంఎల్‌ఎ మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమం అభివద్ధి కోసం అందరూ భాగస్వామి కావాలని గతంలో నిస్వార్థంగా రాజకీయాలు చేసిన సీనియర్ నాయకులు అంతా కలిసి రావాలన్నారు. పాశం పాకనాటయ్యకు పార్టీ కండువాను వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వైసిపి సీనియర్ నాయకులు పాశం కొండయ్య, కష్ణ బలిజ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పాశం కుమారి, సచివాలయం కన్వీనర్ భోగిశెట్టి దత్తాత్రేయ, పాశం భూపతి, పసుపులేటి దత్తాత్రేయ, జె సి యస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ ఉన్నారు.



ఎంఎల్‌ఎ సమక్షంలో వైసిపి చేరుతున్న మాజీ కౌన్సిలర్

కంప్యూటర్ దినోత్సవం

ప్రజాశక్తి -కందుకూరు :ప్రపంచ కంప్యూటర్ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని గ్రాయత్రీ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ డే శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ భరధ్వాజ్ మాట్లాడుతూ కంప్యూటర్ ఆగమనం ప్రపంచ గమనాన్ని మార్చివేసి మానవ మేధస్సు మించి లక్షరెట్లుఅతీతమైన శక్తిగా అవతరించినదన్నారు. సమాజాన్ని సమ్మితంచేసి,ప్రపంచాన్ని ఒక కుగ్రామంగా మార్చి నవకల్పనకు నాంది పలికిందని తెలిపారు.విధ్యార్థు లందరు కంప్యూటర్ పితామహుడు చార్లేస్ బాబేజ్ ను ఆధర్శంగా తీసుకుని చరిత్రను అనుసరిస్తూనే కొత్త చరిత్రను సష్టించాలని విద్యార్థులకు సూచించారు. లెక్చరర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

టిఆర్‌ఆర్‌లో..

కందుకూరు టిఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ కంప్యూటర్ లిటరసీ దినోత్సవం శనివారం జరిగింది. మొత్తం కంప్యూటర్ విభాగానికి చెందిన విద్యార్థుల సమక్షంలో వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. దైనందిక జీవితంలో కంప్యూటర్ వినియోగం, సైబర్ సెక్యూరిటీ, ఆన్లైన్ డిజిటల్ మోసాలు, వివిధ రకాల కంప్యూటర్ సర్చ్ ఇంజన్స్, వాటి యొక్క ఉపయోగం అను అంశాల మీద ఫైనల్ ఇయర్ విద్యార్థులు బి. కౌసల్య, జే. నివాస్, బి. అమత, అమూల్య, సాయి ప్రణీత్, వెంకట రమణారెడ్డి విద్యార్థులకు తెలియజేశారు. కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు డాక్టర్ జె .హను మంతరావు , టీ హరీష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమన్ని నిర్వహించారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ డాక్టర్ రవికుమార్ అభినందించారు.

ఎన్‌సిసి శిక్షణలో 'ప్రకాశం' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కందుకూరు

34(ఎ)బిఎన్ ఎన్‌సిసి ఆధ్వర్యంలో శనివారం ఒంగోలులోని ఎన్‌సిసి ఫైరింగ్ రేంజ్ వద్ద ఆర్మీ స్టాఫ్ నిర్వహించిన వన్డే బేసిక్ ఫైరింగ్ క్యాంప్‌కు 34(ఎ) బిఎన్ ఎన్‌సిసి అండర్‌లో ఉన్న ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో ఉన్న 185ఎ క్యాడెట్లు పాల్గొన్నారు. ఈ క్యాంప్ కు మొత్తం 80 మంది ఎన్‌సిసి విద్యార్థులు పాల్గొన్నారు. వారితో .22 రైఫిల్స్ తో ఫైరింగ్ చేయించారు. సుబేదార్ మేజర్ పుష్పరాజ్ మాట్లాడారు. ఈ క్యాంప్ లో ఎన్‌సిసి ఈ ఫైరింగ్ చేయడం వల్ల కాన్సంట్రేషన్ పెరుగుతుందన్నారు. ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజ్ ఎన్‌సిసి నిర్వాహకులు, అకడమిక్ ఇన్ చార్జ్ ఎస్‌యం మీరావలి , ఎన్‌సిసి ఆఫీసర్ షేక్ హిమాంషా మాట్లాడుతూ ఇలాంటి అవకాశాలను ఇస్తున్న 34(ఎ)బియన్ ఎన్‌సిసి ఆర్మీ స్టాఫ్ కు కళాశాల యాజమాన్యం తరపున కతజ్ఞతలు తెలిపారు. శిక్షణకు 63 మందిని అనుమతించినందుకు కరస్పాండెంట్ కంచర్ల రామయ్య ఆర్మీ ఆఫీసర్ కు కతజ్ఞతలు తెలిపారు.

ఎన్‌సిసి శిక్షణలో పాల్గొన్న ప్రకాశం విద్యార్థులు

'మాలకొండ'లో భక్తుల సందడి

ప్రజాశక్తి - వలేటివారిపాలెం :మండలంలోని మాల కొండ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో శనివారం భక్తుల సందడి కనిపించింది. మొత్తం రూ. 10,00098 ఆదాయం లభించినట్లు ఆలయ సహాయ కమిషనర్ కెబి శ్రీనివాసరావు వెల్లడించారు. కొండపై జరుగుతున్న అన్నదాన కార్యక్రమానికి లింగసముద్రం మండలం రామకష్ణాపురం గ్రామస్తులతో పాటు ఇతర గ్రామాల నుంచి సేకరించిన 106 బస్తాల బియ్యాన్ని శనివారం మాలకొండ ఇఒ శ్రీనివాసరావుకు అందజేశారు. గత ఏడాది కూడా ఆ గ్రామం నుంచి రూ. 55 బస్తాలు బియ్యం అన్నదానం కోసం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ సహాయ కమిషనర్ కేబి శ్రీనివాసరావు మాట్లాడుతూ మాలకొండ అన్నదాన కార్యక్రమానికి గత సంవత్సరం నుంచి బియ్యం సేకరించి తీసుకురావడం అభినందనీయమన్నారు. అన్నదాన కార్యక్రమానికి దాతలు సహకారం మరువలేనిదన్నారు.వారికి ఆయన అభినందనలు తెలిపారు. అయ్యవారిపల్లి గ్రామ సర్పంచ్ దేగా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బియ్యం అందజేస్తున్న దృశ్యం

మొక్కుబడిగా సర్వసభ్య సమావేశం

మాట్లాడుతున్న తహశీల్దారు ఆనందరావు

ప్రజాశక్తి-మర్రిపాడు : స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం ఎంపిపి గంగవరపు లక్ష్మీదేవి అధ్యక్షతన జరిగిన సాధారణ మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగింది. ఈ సమావేశంలో మండల శాఖ అధికారులు తమ నివేదికలు చదివి వినిపించారు. సభ్యులు ఎవరూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సభ దృష్టికి తీసుకురాలేదు. తహశీల్దార్ ఆనందరావు మాట్లాడుతూ ఓటర్లు మార్పులు చేర్పులు నమోదుచేసుకోవచ్చన్నారు. మృతి చెందిన వారివి, ఒకే పేరుతో రెండు మూడు పేర్లు ఉన్నచో తొలగించాలని బిఎల్‌ఒలకు సూచించారు. నందవరం, ఇర్లపాడు గ్రామాల్లో జగనన్న కాలనీల నిర్మాణాలను లబ్ధిదారులు చేపట్టలేదన్నారు. మండలంలో రెండు విడతల కింద కొన్ని పాఠశాలలను నాడు-నేడు కింద ప్రభుత్వం అభివృద్ధి చేసిందన్నారు. మండలంలో మూడు సచివాలయాలు పూర్తి కావాల్సి ఉందని త్వరగా పూర్తి చేస్తామని పంచాయతీరాజ్ ఎఇ తెలిపారు. గ్రామ పంచాయతీలలో తాగునీటి కోసం జలజీవన్ మిషన్ పనులు కొన్నిచోట్ల పూర్తికాగా మరికొన్నిచోట్ల పనులు జరుగుతున్నాయన్నారు. సమావేశానికి పలుశాఖల అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు గైర్హాజరయ్యారు. కార్యక్రమంలో ఎంపిడిఒ నాగమణి, వైస్ ఎంపిపి రమణమ్మ, మండల ప్రభుత్వ వైద్యాధికారి గోపినాథ్, పలు శాఖల అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలపై అవగాహన

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని పల్లవోలు, మర్రిపాడు గ్రామ సచివాలయాల్లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని ఎంపిడిఒ నాగమణి ప్రారంభించి కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద ఇళ్లు మంజూరైన వారికి సర్టిఫికెట్లు అందజేశామని, ఉజ్వల పథకం కింద 44మంది లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్లు అందజేశారు. కేంద్రం ఆయుష్మాన్ భారత్ ద్వారా పేదలకు రూ.5లక్షలు వైద్యసాయం అందజేస్తుందన్నారు. మర్రిపాడు సచివాలయంలో ఆయుష్మాన్ భారత్ కింద 580మందికి హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి మస్తాన్ ఖాన్, మండల వైద్యాధికారి డాక్టర్ గోపీనాథ్, మండల వ్యవసాయ అధికారి రామ్మోహన్, ఎపిఒ సునీల్ కుమార్, పంచాయతీ కార్యదర్శి శ్రీలత, అంగన్‌వాడీ వర్కర్లు శాంతకుమారి, చంద్రకళ, సుభాషిణి, వైద్య సిబ్బంది, హెచ్‌పి గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ మనోహర్, వలంటీర్లు ప్రజలు పాల్గొన్నారు.

హౌసింగ్ లక్ష్యాలు పూర్తి చేయాలి

ప్రజాశక్తి-కోవూరు : మండలంలో జగనన్న కాలనీల్లో జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలు డిసెంబర్ నెలాఖరులోగా ఇచ్చిన లక్ష్యాలు నూరుశాతం పూర్తి కావాలని ఎంపిడిఒ శ్రీహరి పేర్కొన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో శనివారం ఆయన ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వివిధ శాఖల ఎఇలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ నెలాఖరుకు పూర్తికావాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. లబ్ధిదారులకు అవగాహన కల్పించి నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణాలు వేగవంతమయ్యేలా ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రామంలోనైనా పూర్తిగా మరమ్మతులకు గురైన ఇళ్లు ఉంటే అటువంటి వారిని అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లేలా చూడాలన్నారు. పంచాయతీ రాజ్ ఎఇలు మాధవయ్య, మేళ్లలింగం, ద్వామా ఎపిఒ సుబ్బారావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లున్నారు.

పాదయాత్రకు ఉద్యోగుల మద్దతు

ప్రజాశక్తి-కొడవలూరు : వడ్డెరకు ఎస్‌టి రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ అమర్‌నాథ్ నాయకత్వంలో తిరుపతి నుంచి విజయవాడకు జరుగుతున్న పాదయాత్రకు జిల్లా వడియారాజ్ ఉద్యోగుల సంఘ నేతలు సంఘీభావం ప్రకటించారు. రిజర్వేషన్ కోసం తురకా అమర్‌నాథ్ చేస్తున్న పాదయాత్ర కలువాయికి చేరుకోగా, వడియారాజ్ ఉద్యోగుల సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంజి నాగభూషణం తదితర సంఘ సభ్యులు శనివారం కలసి ఆదూరుపల్లి దాకా పాదయాత్రలో నడిచి రూ.5 వేల ఉద్యోగుల సంఘ విరాళాన్ని అందజేశారు. సంఘీభావం తెలిపిన వారిలో వడ్డెర ఉద్యోగుల సంఘ నేతలు గుంజి నరసింహారావు, దయాకర్, చల్లా లక్ష్మయ్య, మనోహర్, బెల్లంకొండ మణెయ్య, చంద్రగిరి రమణయ్య, శ్రీనివాసులు ఉన్నారు.

గ్రామాలలో పారిశుధ్యం అధ్వానం

మాట్లాడుతున్న తాళ్లూరు మాల్యాద్రి

ప్రజాశక్తి-జలదంకి : జలదంకి, కావలి రూరల్ మండలాల్లోని గ్రామాల్లో పారిశుధ్యం అధ్వానంగా ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదని సిపిఎం నాయకులు పేర్కొన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఆయా మండలాల్లో 10, 11నెల నుంచి పారిశుద్ధ్య కార్మికులకు, అంబా సిద్ధర్ల జీతాలు ఇవ్వనందున పారిశుధ్య పనులు జరగడం లేదని వ్యాఖ్యానించారు. ఎక్కడ చెత్త అక్కడే, ఎక్కడ మురుగు అక్కడే ఉండి అంటూ రోగాలు వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. ఇప్పటికే జ్వరాలు తదితర వ్యాధులతో గ్రామీణ ప్రజానీకం ఇబ్బందులు పడుతుందని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు గడపగడపకు అని తిరుగుతున్నారే కానీ పారిశుధ్య పనులు నిర్వహించి గ్రామీణ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత తీసుకోవడం లేదని తెలిపారు. జలదంకి హరిజనవాడ అరుంధతీయవాడ తదితర ప్రాంతాలలో కొళాయిల ద్వారా మురుగునీరు పంపిస్తున్నారు తప్ప నీరు ఇప్పటికీ ఇవ్వలేదన్నారు. అధికారులు, పాలకులు దృష్టికి తీసుకొచ్చినా ప్రయోజనం లేకుండా పోయిందని తెలిపారు. కనుక రాబోయే తుపాన్ సందర్భంలోనైనా పారిశుధ్యాన్ని మెరుగుపరిచి మంచినీరు సరఫరా చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని కోరుతున్నామన్నారు. జలదంకి, కావలి సిపిఎం ఇన్‌ఛార్జి తాళ్లూరు మాల్యాద్రి, జలదంకి గ్రామ కార్యదర్శి మేలంగి ఆంథోనీబాబు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-కోవూరు : మండలంలోని మోడెగుంట దళితవాడలో నిర్మించనున్న శ్రీ మాతాపరమేశ్వరి అమ్మవారి దేవాలయ శంకుస్థాపన కార్యక్రమాన్ని శనివారం సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కె.వెంకటరామిరెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీధర్‌రెడ్డిలు కలిసి శంకుస్థాపనకు సంబంధించిన పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.

బీమా నగదు అందజేత

ప్రజాశక్తి-జలదంకి : మండల కేంద్రమైన జలదంకి పంచాయతీలోని వడ్డీపాలెంకు చెందిన ఉప్పు ఏడు కొండలు వృక్ష ఇటీవల హార్ట్‌ఎటాక్‌తో మరణించడంతో వెంటనే రూ.10వేలు తక్షణసాయంగా అందించారు. మిగిలిన రూ.90 వేలు అకౌంట్‌లో పడతాయని జెసిఎస్ కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ వాళ్లకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా జలదంకి బిట్ వన్ సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ సుధాకర్ రెడ్డి, వలంటీర్ సుమతి పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-విడవలూరు : మండలంలోని వావిళ్ల గ్రామంలోని ఇసిఐ ప్రార్థనా మందిర ఫాదర్ ఈదూరు.మనోహర్ సూచనలతో ఎడ్వర్డ్ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ ఇంసిఎఫ్‌కు చెందిన ఎడ్వర్డ్ మాట్లాడుతూ తీరప్రాంతంలో చలిగాలులు ఎక్కువగా ఉన్నందున పేదలకు వృద్ధుల కు తమ ఫౌండేషన్ ద్వారా దుప్పట్లు చేసినట్లు తెలిపారు. పేదకుటుంబాలకు 2008 నుండి సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

క్షయవ్యాధిని నివారించాలి

ప్రజాశక్తి-కోవూరు : డాట్స్ ప్రత్యక్ష పర్యవేక్షణ ద్వారా క్రమం తప్పకుండా మందులు వాడకుంటే క్షయ వ్యాధిని పూర్తిగా నివారించుకోవచ్చని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ ఇర్ఫాన్, డాక్టర్ నిరంజన్ తెలిపారు. ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం పిహెచ్‌సి పరిధిలోని క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సిహెచ్‌ఓ కె.నరసమ్మ, ఎస్‌కె దిలీప్, ఎంపిహెచ్‌పి రమణ, ఆశా వలంటీర్లు ఉన్నారు.

తుపాన్ హెచ్చరికలపై అప్రమత్తంగా ఉండాలి

మాట్లాడుతున్న తహశీల్దారు సుధాకర్

ప్రజాశక్తి-సీతారామపురం : మిచాంగ్ తూపాను హెచ్చరికలపై అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ ఎం.వి. కె.సుధాకర్ బాబు సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం అదేశాలతో శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు మండల గ్రామస్థాయి అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ తహశీల్దార్ కార్యాలయంలో రాత్రి, పగలు సిబ్బంది అందుబాటులో ఉంటారని తుపాను ప్రభావ బాధితులు టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం అందిస్తే ప్రభుత్వం సహాయకు చర్యలు చేపతుందన్నారు. బంగాళాఖాతంలో ఆవర్తనం వల్ల ఏర్పడిన తుపాను ప్రభావం 5 వరకు జిల్లాపై చూపుతుందని దానివల్ల మండలంలో చలి ఈదురు గాలులు వీచే ప్రమాదం ఉందని, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. కావున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అధికారులందరూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ఎటువంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంఇఒ మస్తాన్ వలీ, ఇఒపిఆర్‌డి భార్గవి, వైద్యాధికారిణి స్వప్న, డిఆర్‌డిఎ వెలుగు ఎపిఎం బిడబ్ల్యు సుధాకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : కావలి ఆర్‌డిఒ వి కె శీనానాయక్ సూచనల మేరకు మిచంగ్ తుపాన్ విపత్తు నష్టనివారణకు రెడ్‌క్రాస్ భవనంలో సమాచార కేంద్రాన్ని ఏర్పటు చేసినట్లు కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్ తెలిపారు. అందువల్ల విపత్తు నిర్వహణలో శిక్షణపొందిన వాలంటీర్లు తమకు అందుబాటులో ఉండాలన్నారు. ఏదైనా అత్యవసర పరిస్థితి సంభవిస్తే బాధితులు ఏ సమయంలోనైనా తమను సంప్రదించవచ్చని, ప్రమాద పరిస్థితులలో 9849850498 (రవిప్రకాష్), 8555979474 (రాజశేఖర్), 9553717721 (లక్ష్మీనంద), 9515169246 (ప్రణీత్), 7382618634 (నయీమ్) నెంబర్లకు ఫోన్ చేయాలని, గ్రామీణ ప్రాంతాలలోని రెడ్‌క్రాస్ సభ్యులు స్థానిక రెవిన్యూ అధికారులకు సహకరించాలని రవిప్రకాష్ కోరారు.

ప్రజాశక్తి-జలదంకి : ఉదయగిరి నియోజక వర్గం ప్రజలు తుపాన్ హెచ్చరికల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ఉదయగిరి నియోజకవర్గ సమన్వయ కర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. బంగాళాఖాతంలో ఆవర్తనము వల్ల ఏర్పడిన తుఫాను ప్రభావం 5వ తేదీ వరకు జిల్లాకు బలంగా చూపుతుండడం దాని ప్రభావంతో చలిగాలులు, ఈదురు గాలులు బలంగా వీచే ప్రమాదం, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో ఉదయగిరి నియోజకవర్గం ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కోరారు.

కాల్ సెంటర్ ఏర్పాటు : కమిషనర్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మిచాంగ్ తుపాను ప్రభావంపై ముందస్తు నివారణ చర్యల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆత్మకూరు పట్టణ ప్రజల కోసం పురపాలకసంఘ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు కమిషనర్ బి నాగేశ్వరరావు తెలిపారు. పట్టణ ప్రజలు ఎవరైనా తుపాను సమయంలో శానిటేషన్, తాగునీరు, వీధి లైట్లపై ఎలాంటి సమస్యలు తలెత్తిన కంట్రోల్ రూమ్ నెంబర్ 08627-796692 నెంబరునకు కాల్ చేయాలని కమిషనర్ తెలియజేశారు.

రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : మండలంలో పంట వేసిన రైతులు వేసిన పంటపై జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఆంజనేయ నాయక్ పేర్కొన్నారు. శనివారం ఆయన ప్రకటనలో మాట్లాడుతూ రాష్ట్ర వాతావరణ శాఖ అమరావతి సమాచారం మేరకు మండలంలో వ్యవసాయ రైతులు బలపడిన ఉపరితల ద్రోణి ప్రభావంతో వేసిన పంటలపై జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. 3వ తేదీ నుండి 5వ తేదీ వరకు ఉరుములతో కూడిన వర్షం కురుస్తుందని మీ దగ్గరలో ఉన్న రైతు భరోసా ఉద్యానవన శాఖ సిబ్బంది సలహాలు సూచనలు తీసుకోవాలన్నారు. పంట నీటి ముంపు ఉన్న కట్టలను తీసేయాలన్నారు. తడిసిన విత్తనాలు మొలకెత్తకుండా ఉప్పు ద్రావణాన్ని పిచికారి చేయాలన్నారు. ఈ జాగ్రత్తలను మండల రైతులు సద్వినియోగం చేసుకొని వేసిన పంటను కాపాడుకోవాలన్నారు.

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

భారతమాల 67వ జాతీయ రహదారి నిర్మాణం లో అనంతసాగరం మండలంలోని 7 రెవెన్యూ గ్రామాలలో భూములు కోల్పోతున్న నిర్వాసిత రైతులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్ట పరిహారం చెల్లించాలని ఎపి కార్మిక సంఘం, కౌలు రైతు సంఘం, ఎపి రైతుసంఘం, భూములు కోల్పోయిన నిర్వాసితులు శనివారం ఆర్‌డిఒ కె.మధులతను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యకాసం జిల్లా కార్యదర్శి మంగలి పుల్లయ్య మాట్లాడుతూ 67వ జాతీయ రహదారి నిర్మాణంలో భూసేకరణ అధికారులు నిబంధనలు తుంగలోతొక్కి నామమాత్రంగా నష్టపరిహారం చెల్లించడం దుర్మార్గమన్నారు. ఆ గ్రామాలలో ప్రస్తుత భూమి విలువ మార్కెట్లో ఎకరా రూ.15 లక్షల నుండి రూ.20 లక్షల విలువ ఉందన్నారు. భూసేకరణ అధికారులు, భూ సేకరణ అధికారులు మూడు లక్షల నుండి రూ.4 లక్షలు ప్రకటించడం బాధాకరమని తెలిపారు. ఈ రైతులంతా పేద రైతులు పేద రైతుల నోటి కాడ భూములు లాక్కోవడం మంచి పద్ధతి కాదన్నారు. 2013 భూ సేకరణ చట్ట ప్రకారం నాలుగు వంతులు ప్రకటించి ఇవ్వాలన్నారు. జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా ఆత్మకూరు మండలం వాసిలి, వెంకట్రావు పల్లి గ్రామాలు పరిధిలో భూములు కోల్పోయిన వారికి నష్టపరిహారం చెల్లించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంటా లక్ష్మీపతి, ఎపి రైతుసంఘం మండల కార్యదర్శి లక్కు కృష్ణప్రసాద్, భూములు కోల్పోయిన నిర్వాసిత రైతులు సాదిక్ భాషా, కృష్ణారెడ్డి, అంజయ్య, ముత్తవర్ పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు ఉచిత ట్యూషన్

ప్రజాశక్తి-ఉదయగిరి

మెట్టప్రాంత పేద విద్యార్థులకు ఉచితంగా ట్యూషన్ అందిస్తున్నట్లు ట్రస్ట్ అధినేత ఎం.రమేష్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో వెనుకబడిన నియోజక వర్గంలోని మెట్టప్రాంత పేద విద్యార్థులకు ఎంఆర్‌ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచితంగా ఒకటి నుండి పదో తరగతి వరకు విద్యార్థులకు ఉచితంగా ట్యూషన్స్ అందుబాటులోకి తెస్తున్నట్లు ఆయన తెలిపారు. వెనుకబడిన ప్రాంత పేద విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించాలని ఉద్దేశంతో ఈ కోచింగ్ సెంటర్‌ను ప్రారంభిస్తున్నామన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే సిఎం ధ్యేయం

ప్రజాశక్తి-కావలి : రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం 5వ వార్డ్ ఇన్‌ఛార్జ్ జనిగర్ల మహేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో 197వ రోజు గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంఎల్‌ఎకు వార్డు ప్రజలు హారతులతో ఘన స్వాగతం పలికారు. 2024లో మళ్లీ తమకు ఎంఎల్‌ఎగా రావాలంటూ వార్డ్ ప్రజలు ఆశీర్వదించారు. వార్డులో ప్రతి గడపకు తిరుగుతూ వైసిపి ప్రభుత్వం గడిచిన 4యేళ్లలో ముఖ్యమంత్రి ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ బుక్‌లెట్‌ను అందించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, వార్డు ఇన్‌ఛార్జులు, మెప్మా సభ్యులు, వైసిపి నాయకులు, సచివాలయం సిబ్బంది, తదితరులున్నారు.

వార్డుల్లో సమస్యలను పరిష్కరించాలి

సమస్యలను తెలుసుకుంటున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

పట్టణంలోని 3, 4 వార్డులలో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని మున్సిపాలిటీ అధికారులు పరిష్కరించాలని, లేనిపక్షంలో, పట్టణ ప్రజలతో కలసి సిపిఎం శ్రేణులు ఉద్యమానికి సిద్ధం అవుతామని ఎల్.ఆర్.పల్లిశాఖ కార్యదర్శి, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ షేక్.సంధాని పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని 3,4 వార్డులలో గడప గడపకు తిరుగుతూ ప్రజా సమస్యలను తెలుసుకునే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంధాని భాషా మాట్లాడుతూ సిపిఎం పట్టణ కమిటీ పిలుపుమేరకు పట్టణ ప్రాంతాల్లో నివాసాలు ఉన్న గృహ సముదాయాలను ఆ ప్రాంతాలను పరిశీలించి అక్కడ ఉన్న మౌలిక వసతులు రోడ్లు, డ్రెయినేజీలు స్థానికంగా ప్రజల ఎదుర్కొంటున్న దోమల బాధలు, తాగునీటి సమస్య, మురికి నీటి సమస్యలు, వీటన్నిటినీ పరిశీలించి సమగ్రంగా ఒక నివేదిక తయారు చేసి 9వ తేదీ జరగబోయే పట్టణ కమిటీ సమావేశంలో చర్చించి దీర్ఘకాలికంగా మున్సిపాలిటీ అధికారులతో మున్సిపాలిటీ పాలకవర్గంతో ప్రజలను సిపిఎం శ్రేణులను కదిలించి పెద్దపోరాటానికి సిపిఎం పట్టణ కమిటీ సిద్ధమవుతుందన్నారు. ఈ ప్రాంతాలలో కనీసం ఒక్కరోజు కూడా బ్లీచింగ్ చల్లడం కానీ, స్ప్రే చేయడం కానీ చేసిన పాపను పోలేదని తెలిపారు. ఇటువంటి కార్యక్రమం ఈ మధ్యకాలంలో మున్సిపాలిటీ అధికారులు చేపట్ట లేదన్నారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణ మోహన్, కాలేషా, కోటయ్య, వసీమ్ పాల్గొన్నారు.

సన్నిబోయిన నారాయణ బాధ్యతలు

ప్రజాశక్తి-కావలి

ఇంటర్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ఎపి పోలీస్ అండ్ గ్రీవెన్స్ విజిలెన్స్ డైరెక్టర్‌గా కావలికి చెందిన సన్నిబోయిన నారాయణ బాధ్యతలు తీసుకున్నట్లు శనివారం ప్రకటనలో తెలియజేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలపై న్యాయం కావాలని కోరుకునే బాధితులు ఫిర్యాదు చేస్తే ఉన్నతాధికారులకు తెలియజేసి న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు. అనంతరం ఆయనను సన్మానించి నియామక పత్రాన్ని అందజేశారు. ఎపి, తెలంగాణ హ్యూమన్ రైట్స్ చైర్మన్ కుర్రా సూర్య నారాయణ యాదవ్, జిల్లా హ్యూమన్ రైట్స్ వైస్ ప్రెసిడెంట్ బొద్దికూరి పిచ్చయ్య, ఉప్పాల మురళి పాల్గొన్నారు.

కేసుల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-కోవూరు : మెగా లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా, రాజీకి వీలుపడే కేసులన్నింటినీ పరిష్కరించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని సీనియర్ సివిల్ జడ్జి పి.చైతన్య అన్నారు. కోవూరులోని కోర్టు హాలులో శనివారం లోక్‌అదాలత్‌కు సంబంధించి సిఐలు, ఎస్‌ఐలతో సమీక్ష నిర్వహించారు. అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ జె.కాత్యా యని, స్పెషల్ మెజిస్ట్రేట్ ఐ.కృష్ణయ్య, సిఐ డి.వెంకటేశ్వర రావు, ఎస్‌బి సిఐ నరహరి, ఎస్‌ఐలు ఉన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-విడవలూరు : మిచాంగ్ తుఫాన్ నేపథ్యంలో పడుతున్న వర్షాలు, గాలుల ప్రభావం ఎక్కువగా ఉంటుందని మండలంలోని రైతులు, విద్యుత్ వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని విద్యుత్‌శాఖ ఎఇ శనివారం ప్రకటనలో తెలియజేశారు. ఏదైనా విద్యుత్ సమస్య ఉంటే, తీగలు తెగి ఉన్న, పోల్స్ పడిపోయిన వెంటనే స్థానిక లైన్ ఇన్‌స్పెక్టర్‌కు కానీ లైన్‌మెన్‌కు కానీ, సబ్ స్టేషన్స్, ఎఇకి లేదా 1912 టోల్‌ఫ్రీ నెంబర్‌కు తెలియజేయాలని సూచించారు.

సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ దాతృత్వం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

పట్టణంలో శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచి పరమేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలో ఇటీవల మృతి చెందిన నలుగురు కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ.10 వేలు వంతున రూ.40వేలు విరాళం అందజేశారు. మున్సిపల్ పరిధిలోని జేఆర్‌పేటలోని చింతచెట్ల సెంటర్లో నివాసముండే ఆరిపాటి మాచర్ల కేన్సర్ వ్యాధితో ఇటీవల మరణించడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించిన ట్రస్టు సభ్యులు కంచి పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో అందించిన పదివేల నగదును ఆర్థిక సహాయంగా అందించారు. 14వ వార్డు పరిధిలోని బస్టాండ్ సెంటర్లో నివాసముండే నక్కల లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించిన ట్రస్ట్ సభ్యులు రూ.10వేలు అందజేశారు. 13వ వార్డు పరిధిలోని ఆళ్ళ శివరావమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబ సభ్యులకు రూ.10వేలు ఆర్థికసాయం అందించారు. 16వ వార్డు పరిధిలోని షేక్ నాజుని అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబ సభ్యులను పరామర్శించిన ట్రస్ట్ సభ్యులు రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా 13వ వార్డు కౌన్సిలర్ విప్రా తిరుపతమ్మ, ఎస్‌టి కాలనీ అంగన్‌వాడీ కార్యకర్త రమణమ్మ, సంబంధిత మృతుల కుటుంబసభ్యులు మాట్లాడుతూ కష్టకాలంలో ఉన్న పేదలకు రూ.10వేలు ఆర్థికసాయం చేసిన సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, నిత్య అన్నదాత కంచి పరమేశ్వర్ రెడ్డికు తమ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు ప్రసాద్‌రెడ్డి, యానాద్ రెడ్డి, మహిళా నాయకురాలు పులిమి శైలజా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నాట్లు వేయడం వాయిదా వేసుకోవాలి

ప్రజాశక్తి-కొడవలూరు : మిచాంగ్ తుపాను నేపథ్యంలో మూడ్రోజుల పాటు వరి నారుమడులు ఆరంభించడం, నాట్లు వేయడాన్ని రైతులు వాయిదా వేసుకోవాలని ఎఒ సిహెచ్‌ఎస్ లక్ష్మి కోరారు. మండలంలోని గుండాలమ్మపాలెంలో వరి పొలాలను శనివారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 3,4,5 తేదీల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరికలు వెలువడిన నేపథ్యంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎఒ వెంట వైసిపి మండల కన్వీనర్ గంధం వెంకటశేషయ్య, విఎఎ కె.విష్ణుప్రియ, రైతు డేగా మధు ఉన్నారు.

నేడు జెవివి ఆధ్వర్యంలో వైద్య శిబిరం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

పట్టణంలోని జన విజ్ఞాన వేదిక ఆత్మకూరు మండల శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞానకేంద్రం వారి సహకారంతో 3వ తేదీ ఆదివారం షిరిడి సాయిరాం కళాశాలలోని ఉదయం 3 గంటల నుండి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మురళీకృష్ణ తెలిపారు. ఈ వైద్యశిబిరంలో సుగర్, బిపి, వ్యాధులతో బాధపడు వారికి ప్రత్యేక వైద్యపరీక్షలు నిర్వహిస్తామన్నారు. వైద్య శిబిరానికి హాజరయ్యే పేషెంట్లు పాత మందుల చీటీలను తీసుకురావాలన్నారు.

కదం తొక్కిన విద్యార్థులు

ప్రజాశక్తి-నెల్లూరు

విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఛలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గాంధీబొమ్మ సెంటర్ నుంచి కలెక్టరేట్ వరకు సుమారుగా 200మంది విద్యార్థులతో భారీ ప్రదర్శన నిర్వహించారు. భారీ ప్రదర్శనతో కలెక్టరేట్ ప్రాంతానికి చేరుకున్న విద్యార్థులు వైసిపి ప్రభుత్వం అవలంభిస్తున్న నూతన విద్యా విధానాల వల్ల విద్యావ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయిపోతుందని, పథకాలకు సంబంధించిన నిధులు ప్రభుత్వం పూర్తి స్థాయిలో విడుదల చేయకుండా మోసపూరితమైన చర్యలకు పాల్పడుతుందంటూ ఆరోపణలు చేశారు. అనంతరం ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు, విద్యార్థులు కలెక్టర్ కార్యాలయంలోకి చొచ్చుకొని వెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకోవడంతో విద్యార్థులకు పోలీసులకు మధ్య తోపులాటలు చోటు చేసుకున్నాయి. ఎట్టకేలకు 23మంది విద్యార్థులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. మిచాంగ్ తుపాన్ కారణంగా భారత వాతావరణ సంస్థ జిల్లాకు రెడ్ అలర్టు ప్రకటించింది. మూడు రోజుల పాటు జిల్లాలో భారీ వర్షాలు కురవడంతోపాటు, ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం తుపాను కారణంగా ఎటువంటి ఆస్తి, ప్రాణనష్టం వాటిల్లకుండా నివారించేందుకు ముందస్తు చర్యలు తీసుకుంది. తుపాన్ కారణంగా విద్యుత్తు సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా పటిష్టమైన చర్యలు తీసుకొనే క్రమంలో విద్యుత్తు శాఖ 7 డివిజన్ల పరిధిలో ఏడుగురు నోడల్ అధికారులను నియమించింది. ముగిసిపోయిందని అనుకుంటున్న తెల్లరాయి వ్యవహారం తిరిగి మరలా ఊపిరి పోసుకుంటుంది. మైనింగ్ శాఖ అధికారుల నామమాత్ర దాడులు, తనిఖీలు చేసి వాహనాలను స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేశారు. ఒక వారం రోజులు పాటు అటువైపు చూడని మైనింగ్ మాఫియా తిరిగి గుట్టు చప్పుడు కాకుండా చాటుమాటుగా తెల్లరాయిని జిల్లా సరిహద్దులు దాటించేందుకు వ్యూహాలు, ప్రతివ్యూహాలు పన్నుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న అతిపెద్ద క్రీడా మహోత్సవం 'ఆడుదాం ఆంధ్ర' ఆటల పోటీల్లో జిల్లాలోని యువత పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చింది. అయితే జిల్లాలో యువత క్రీడల్లో రాణించేందుకు శిక్షణ తీసుకొనేందుకు అవసరమైన కిట్లు పంపిణీ చేయకుండా, కనీసం క్రీడా మైదానాలు అందుబాటులో లేకుండా ప్రభుత్వం ఇటువంటి నిర్ణయం తీసుకోవడం పలు విమర్శలకు దారి తీస్తుంది. యువజన సంఘం డివైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో సైతం ఆందోళనలు జిల్లాలో నిర్వహించేందుకు సిద్ధమవుతుంది. పోలీసు వ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేసే క్రమంలో పోగొట్టుకున్న సెల్‌ఫోన్స్‌ను తిరిగి యజమానులకు అందజేయాలన్నదే 'మొబైల్‌హంట్' సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ యాప్‌ను ఉపయోగించి ఇప్పటి వరకు జిల్లాలో ఐదు విడతలల్లో రూ.4.35 కోట్ల విలువ చేసే 1720 సెల్‌ఫోన్లు పోలీసులు సెల్ ఫోన్ యజమానులకు అందజేశారు. భారత ఎన్నికల కమీషన్ సూచనలు, ఆదేశాల మేరకు తప్పుల్లేని ఓటరు జాబితాను రూపొందించేందుకు వ్యూహాత్మక మైన చర్యలు తీసుకుంటుంది. ఈ నేపథ్యంలో 2, 3 తేదీలలో జిల్లా వ్యాప్తంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించింది.

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore
O.S.No. 380 / 2021

UCO Bank, Represented by its **Branch Manager,** Brindavanam, Nellore City. - Plaintiff

Vs

Sk.Fathima - Defendant

Notice to Defendant

Sk. Fathima, W/o **Meera Saheb,** residing at : Flat No. 3992, Block No.E, Y.S.R. Nagar, Kothur, Nellore Bit-1, SPSR Nellore District.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే08-12-2023ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

Sk. Yasdani, B.Com., L.L.B.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore
O.S.No. 620 / 2020

M/s.Corporation Bank, Represented by its **Branch Manager,** Muthukur Branch, SPSR Nellore District. - Plaintiff

Vs

1. **Mungara Srinivasulu** and another - Defendants

Notice

To,
D1. Mungara Srinivasulu, Son of **Mungara Seshaiah,** residing D.No.8-47, Eepuru Village and Post, Thirumalamma Palem, B.C. Colony, Venkatachalam Mandalam, SPSR Nellore District.
D2. Modem Ramachandra Reddy, Son of **Venkata Krishna Reddy,** residing Thirumalamma Palem, Venkata chalam Mandalam, SPSR Nellore District.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే14-12-2023ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

Sk. Yasdani, B.Com., L.L.B.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore
O.S.No. 89 / 2020

M/s.Corporation Bank, Represented by its **Branch Manager,** Muthukur Branch, SPSR Nellore District. - Plaintiff

Vs

1. **Pabbareddy Vijaya Sekhar Reddy** and another - Defendants

Notice to 1st Defendant

Pabbareddy Vijaya Sekhar Reddy, S/o **Balarama Krishna Reddy,** residing at Narikelapalli Village, Muthukur Mandal, SPSR Nellore District.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే08-12-2023ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

Sk. Yasdani, B.Com., L.L.B.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore
O.S.No. 464 / 2023

Canara Bank, Brindavanam Branch, Nellore City. (Erstwhile Syndicate Bank) Represented by its **Branch Manager** - Plaintiff

Vs

1. **Duvvuri Venkaiah** and another - Defendants

Notice to 2nd Defendant

N.Gopal Reddy,
S/o **Pulla Reddy,**
Pottepalem, Nellore,
SPSR Nellore District.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే08-12-2023ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

Sk. Yasdani, B.Com., L.L.B.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore
O.S.No. 617 / 2021

UCO Bank, Represented by its **Branch Manager,** Brindavanam, Nellore City. - Plaintiff

Vs

Pathipati Sayamma - Defendant

Notice to Defendant

Pathipati Sayamma, W/o **Ramanaiah,** residing at : Flat No. 4049, Block No.E, Y.S.R. Nagar, Kothur, Nellore Bit-1, SPSR Nellore District.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే12-12-2023ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

Sk. Yasdani, B.Com., L.L.B.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

In The Court of The 1st Addl. Junior Civil Judge : Nellore
O.S.No. 1399 / 2021

M/s. State Bank of India, Dargamitta Branch, Nellore. Rep.by its Manager, Nellore Town, SPSR Nellore District. - Plaintiff

Vs

Shaik Hashim - Defendant

Notice to Defendant

Shaik Hashim, S/o **Sk. Basha Saheb,** H.No.22-2-24, Kummari Street, Pedda Bazar, SPSR Nellore District.

పై నెంబరు కేసులో వాది మీమీద పై వారి కోర్టులో బ్యాంక్‌లోన్ రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే 8-12-2023** దిన వాయిదా ఉన్నది. ఆరోజు **ఉదయం 10.30 గం॥లకు** మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

దామిశెట్టి సుభాషిణి, M.A., L.L.M., P.hd.,
వాది తరపు న్యాయవాది, నెల్లూరు.

ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

కురుస్తోన్న భారీ వర్షాలు, తుపానుల కారణంగా దోమలు, అంటు వ్యాధులు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మండలంలోని పలు పంచాయతీల్లో శనివారం ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరిగింది. ఇఒపిఆర్‌డి నారాయణ రెడ్డి పర్యవేక్షణలో ఈ పనులు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా నరుకూరు పంచాయతీలో రోడ్ల మార్జిన్ లోని చెత్తచెదారాలను జేసీబీ యంత్రం, ట్రాక్టర్ల ద్వారా తొలగించారు. ఈ సందర్భంగా నారాయణ రెడ్డి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ హరినారాయణన్, జిల్లా పంచాయతీ అధికారుల ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో పారిశుధ్య పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక పారిశుద్ధ్య పనులలో భాగంగా తాగునీటి వనరుల కలుషితం కాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. స్వచ్ఛమైన తాగునీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇకపోతే చూడడం, దోమల నివారణ చర్యలు, అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమాల పర్యవేక్షణ కోసం మండల స్థాయిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సెల్ ద్వారా పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, వైద్య ఆరోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఇతర అధికారులు సమన్వయం చేసుకొంటూ ప్రత్యేక పారి శుధ్య పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రత్యేక పారిశుధ్య పనులు నిర్లక్ష్యం చేసే సంబంధితులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

డ్రోన్ ద్వారా ఎరువులు పిచికారి

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలో పలు పంట పొలాలను ఆత్మ డిప్యూటీ ప్రాజెక్టు డైరెక్టర్ శివ నారాయణ, వ్యవసాయ శాస్త్రవేత్త ఉద్యాన అధికారి రాజశేఖర్ రెడ్డి సందర్శించారు. వారు నానో యూరియా, నానో డి.ఎ.పి. గురించి వివరించి పొగాకు, బొప్పాయి తోటలో ప్రదర్శనా క్షేత్రం నిర్వహించారు. మిరప తోటల్లో వైరస్ తెగులు నివారణ కోసం ఎకరాకు స్పైనో సాడ్ 60 మిలి లేదా అసిటా మి ప్రిడ్ ఎకరాకు 40 గ్రాములు పిచికారి చేయాలని కె వి కె శాస్త్ర వేత్త డా.డి విజయ్ కుమార్ నాయక్ తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామ్మోహన్, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

భోజన పొట్లాలు పంపిణీ

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణవాసి పోలీస్ కానిస్టేబుల్ షేక్.బాబుల్-రమీజాలి దంపతుల కుమార్తె చిన్నారి షేక్-సాఫియాలి పుట్టినరోజు సందర్భంగా సంయుక్త సేవాసంస్థ ఆధ్వర్యంలో శనివారం యాచకులకు ఎగ్ బిర్యానీ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దాతలు షేక్.బాబుల్ - రమీజ దంపతులు, వారి చిన్నకుమార్తె చిన్నారి సాఫియా, సంస్థ అధ్యక్షుడు సురేంద్ర పాల్గొని భోజనం ప్యాకెట్లు వితరణ చేశారు. ఈ సందర్భంగా సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ తమ సంస్థ వారిద్దరి పిల్లల పుట్టినరోజులను పురస్కరించుకుని నిరుపేదలకు ఆకలి తీర్చడం ఆనవాయితీగా మార్చుకోని సేవలు కొనసాగిస్తున్న దాతలు షేక్ బాబుల్ - రమీజా దంపతులకు ధన్యవాదాలు తెలిపారు.

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-బిట్రగుంట

బాలకృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం కొండ బిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు, వనభోజనాలు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి పొంగూరి నారాయణ, శ్రీధర్ కృష్ణారెడ్డి, జిల్లా ఫ్యాన్స్ అధ్యక్షులు, కావలి టిడిపి ఇన్‌ఛార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు ఎన్నా బత్తిన వెంకటేశ్వర్లు, ఎల్ సుదీర్, ఎల్ మాధవరావు, రావి విజయ్ యాదవ్, కాంట్రా రఘురాం నాయుడు, వెంకటేశ్వర్ రెడ్డి, మండల బాలకృష్ణ ఫ్యాన్స్ అధ్యక్షుడు ఆవుల సురేష్, అశోక్, హరిబాబు, శ్రీధర్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



ఆహార పదార్థాలపై జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని జడదేవి జెడ్‌పి పాఠశాలలో విద్యార్థులకు శనివారం ఎపి కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం ఆధ్వర్యంలో నాణ్యతలేని తినుబండారాలు తినడం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఇసిమెంబర్ చల్లగాలి వెంకటమోహన్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు కొడారి తిరుపాలు ఆదేశాల మేరకు పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. నాణ్యతలేని ఆహార పదార్థాలు తీసుకోకూడదన్నారు. విద్యార్థులు మొబైల్స్ ఫోన్స్ కు దూరంగా ఉండాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే వినియోగదారుల ఫోరంకు ఫిర్యాదు చేయవచ్చు అన్నారు ఈ కార్యక్రమంలో ఫోరం సభ్యులు పాల్గొన్నారు.

దొంగ ఓట్లను అరికట్టాలి..

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

హారతులిస్తున్న దృశ్యం

దొంగ ఓట్లు అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేసి ఒక దొంగ ఓటు కూడా ఉండకూడదని దీంతో ప్రజాస్వామ్యాన్ని రక్షించుకుందామని మాజీ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు నగరం 42 వడివిజన్ మన్సూర్ నగర్‌లో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ, ఓటర్ వెరిఫికేషన్ శనివారం కార్యక్రమాలు టీడీపీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారాయణకు డివిజన్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. నారాయణ, అజీజ్‌లు... డివిజన్‌లోని ఇంటింటికెళ్లి... వైసీపీ అరాచకాలను వివరించారు. టీడీపీ హయంలో జరిగిన అభివృద్ధిని తెలియజేశారు. అనంతరం మాజీ మంత్రి నారాయణ మాట్లాడుతూ గతంలో ఫ్లడ్ వచ్చినప్పుడు నెల్లూరులోనే నాలుగు రోజులు ఉండి.. అన్ని చర్యలు చేపట్టారని గుర్తు చేశారు. అప్పుడు కురిసిన భారీ వర్షాలకి మన్సూర్ నగర్ లో భారీగా నీరు చేరి యుండని...మంత్రి నేను ఈ ప్రాంతాన్ని పరిశీలించి... తక్షణమే అధికారులతో మాట్లాడి... ప్రజలకి అండగా నిలిచామని చెప్పారు. టీడీపీ ప్రభుత్వంలోనే ముంపు ప్రాంతాల్ని ఆదుకోవడం జరిగిందన్నారు. ఆదే విధంగా స్వర్ణాల చెరువుని అద్భుతంగా తీర్చిదిద్దడం తోపాటు...ఘాట్ నిర్మించడం జరిగిందన్నారు. నేను కష్ణా పుష్కరాల కన్వీనర్ గా ఉన్న సమయంలోనే... బారాషహీద్ దర్గా, ఇరుకళలమ్మ ప్రాంతాల్లో ఘాట్లు నిర్మించడం జరిగిందన్నారు. 2024లో టీడీపీ అధికారంలోకి రాగానే...నెక్లెస్ రోడ్డుని అన్నీ హంగులతో తీర్చి దిద్దుతామని హామీ ఇచ్చారు. నెల్లూరులో ఒక్క ఓటు కూడా దొంగ ఓటు లేకుండా చూడాలని అధికారులకి ఆయన విజ్ఞప్తి చేశారు. అది జరగాలంటే...ఖచ్చితంగా ఓటర్ వెరిఫికేషన్ జరగాలన్నారు. పార్టీ నాయకులు ఓటరు వెరిఫికేషన్ చేయకూడదని యాక్ట్ లో ఎక్కడా లేదన్నారు. వైసీపీ నాయకులు చెప్పారని...మా పార్టీ నాయకుల్ని, కార్యకర్తల్ని ఇబ్బంది పెట్టవద్దని సీఐలు, డీఎస్పీలను కోరారు. అలా కాదని...అరెస్ట్ లు చేసే...కోర్టుకెళ్లాల్సి వస్తుందని సున్నితంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుల షేక్ కరిముల్లా.. మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్లపాక అనురాధ.. 42,43 డివిజన్ ఇన్‌ఛార్జ్ జాఫర్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

కిరణ్ జన్మదిన వేడుకలు

కేక్ తినిపిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-కావలి

12వ వార్డు వైసిపి ఇన్‌ఛార్జి చేవూరు కిరణ్ కుమార్ జన్మదిన వేడుకలను శనివారం పట్టణంలో పలు ప్రాంతాల ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు మధ్య కేక్ కట్ చేసి ఘనంగా పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. యువ నాయకుడు చేవూరు కిరణ్ కుమార్ నాయకత్వంలో కుల మత వర్గ భేదాలు లేకుండా అందరికీ సేవ చేస్తూ అభివృద్ధికి కోసం కృషి చేస్తున్నారన్నారు. పట్టణ వైసిపి అధ్యక్షులు కేతిరెడ్డి శివ కుమార్ రెడ్డి మాట్లాడుతూ చేవూరు కిరణ్ కుమార్ సౌమ్యుడు, ప్రజల మనిషి అని, ఆయన నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి మచ్చలేని యువ నాయకుడిగా ప్రజల మన్ననలు పొందుతున్నారని తెలిపారు. అనంతరం కిరణ్ కుమార్ సుమారు వెయ్యి మందికిపైగా భోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పాశం వెంకట శేషగిరిరావు, పేరం వేంకటేశ్వర్లు, రఘురాం, ప్రమోద్ కుమార్, రాజ్, కుమార్, స్టీఫెన్, విక్లిఫ్, తరుణ్, చైతన్య, కార్తిక్, చందు, వేణు, బుజ్జి బాబు, ప్రసాద్, అభిమానులు అభినందనలు తెలియజేశారు.

అంగన్‌వాడీలకు ఇచ్చిన మాట తప్పిన సిఎం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు:

నినాదాలు చేస్తున్న దృశ్యం

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీలకు ఇచ్చిన మాట తప్పారని సిఐటియు జిల్లా అధ్యక్షులు టివివి ప్రసాద్ విమర్శించారు. మండలంలోని నరుకూరు సెంటర్ లోని జక్కా వెంకయ్య స్మారక సిఐటియు కార్యాలయంలో శనివారం అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ సమావేశం జరిగింది. మండల కార్యదర్శి ఎస్.కె మస్తానమ్మ ఆధ్వర్యంలో జరిగిన మండల జనరల్ బాడీ సమావేశం లో ముఖ్య అతిథులుగా టివివి ప్రసాద్, మండల కార్యదర్శి మారుబోయిన రాజాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ సిఎం జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ప్రచార పాదయాత్రలో అంగన్వాడీ కార్యకర్తలకు తెలంగాణ కన్నా అదనంగా వేతనం పెంచుతానని ఇచ్చిన మాట తప్పారన్నారు. రాష్ట్రంలో అంగన్వాడీలకు సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.రి టైర్మెంట్ బెనిఫిట్ 5 లక్షల రూపాయలు ఇవ్వాలన్నారు. అదేవిదంగా వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని సూచించారు. ఎఫ్.ఆర్.ఎస్ రద్దు చేయాలని, అన్ని యాప్‌లు కలిపి ఒకే యాప్‌గా మార్చాలని డిమాండ్ చేశారు. సర్వీసులో ఉండి చనిపోయిన అంగన్వాడి, ఆ యా కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, బీమా అమలు చేయాలన్నారు. పెండింగ్ లో అంగన్వాడీ సెంటర్ల అద్దె లు, 2017 టీఏ బిల్లు లు ఇతర బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లబ్ధిదారులకు నా ణ్యమైన ఆహారాన్ని సరఫరా చేయాలని రాజా డిమాండ్ చేశారు. అలాగే ప్రీ స్కూల్స్ బలోపే తం చేయాలని అయన కోరారు. డిసెంబర్ 8వ తేదీ నుంచి అంగన్వాడి టీచర్లు హెల్పర్స్ న్యాయ మైన సమస్యల పరిష్కారం కోసం నిర్వ హించే సమ్మెను జయప్రదం చేయాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్వా డి పేడూరు, టిపి గూడూరు, కోడూరు సెక్టార్ల నాయకులు అనిత, భాగ్యమ్మ, కవిత, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్, నరుకూరు సెంటర్ ఆటో యూనియన్ అధ్యక్షులు నాశిన పరశురామయ్య, ఈపూరు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

తుపాన్ ప్రభావంతో అప్రమత్తం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

జిల్లాలో పొంచి ఉన్న మిచౌంగ్ తుపాన్ నేపథ్యంలో కలెక్టర్ హరి నారాయణన్ చేసిన హెచ్చరికలతో అధికారం యంత్రాంగం అప్రమత్తం అయింది. ఈ మేరకు మండల తహశీల్దార్ లావణ్య శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించి అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేశారు. ఈ నెల 3,4,5 తేదీలలో మిచౌంగ్ తుపాన్ ముప్పు పొంచి ఉండడంతో

అధికారులు అలెర్ట్ అయ్యారు. తుపాన్ ప్రభావంతో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో మత్స్యకారులు చేపల వేటకు సముద్రంలోకి వెళ్ల వద్దంటూ సూచించారు. తుపాన్ ప్రభావం సమాచారం తెలుసుకొనేందుకు కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని తహశీల్దార్ లావణ్య తెలిపారు. 1077 కాల్ సెంటర్ 24 గంటలు పనిచేసేలా సిబ్బందిని కలెక్టర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తుపాన్ ప్రభావం తీవ్రంగా ఉన్న నేపథ్యంలో అన్ని శాఖల సమన్వ యంతో అధికారులందరూ అప్రమత్తగా ఉండాలని సూచించారు. తుపాన్ ప్రభావంతో కోడూరు, కాటేపల్లి, వెంకన్నపాలెం సముద్ర తీరాల్లో అలలు ఉవ్వెత్తున ఎగసి పడుతున్నాయి. అంతేకాకుం డా తుపాన్ బలపడనుందన్న వాతావరణ శాఖ హెచ్చరికతో మండలం లోని సముద్ర తీర ప్రాంతాల ప్రజలు భయాందోళనలు చెం దుతున్నారు. మరోవైపు అల్ప పీడన ప్రభావంతో కోస్తాంధ్రలో విస్తారంగా వర్షాలు కురిసే అవ కాశాలున్నాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నా రు. తుపాన్ ప్రభావం వల్ల సముద్రంలో ఉవ్వెత్తున అలలు ఎగసిపడుతున్నాయి బంగాళాఖాతంలో ఏర్పడ్డ వాయుగుండం కారణంగా విపరీతమైన ఈదురు గాలులతో కెరటాలు ముందుకు దూసుకువస్తున్నాయి. దాంతో తీర ప్రాంతాల ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు. తీరం వెంబ డి నిశ్శబ్ద వాతావరణం నెలకొం ది. తుపాన్ ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాం.. ఎటువంటి భయాందోళనలకు గురికావద్దంటూ మండల ప్రజలకు భరోసా ఇచ్చారు.

ఘనంగా పోతురాజుస్వామి నాగ శిలల ప్రతిష్ట

ప్రజాశక్తి-కందుకూరు: పట్టణం లోని పోతురాజు స్వామి గుడి వద్ద శనివారం నాగవాస శిలల పునఃప్రతిష్ఠ కార్యక్రమం వైభవంగా జరిగింది. కారంపూడి పల్నాటి వీరాచార పీఠాధిపతి పిడుగు తరుణ్ చెన్నకేశవ్ సమక్షంలో నాగవాస శిలలును పునః ప్రతిష్ఠించారు. . పోతురాజుస్వామి ఆచార వంతులు, గ్రామ పెద్దలు, స్వామివారి భక్తుల మధ్య కార్యక్రమాన్ని కన్నులపండువగా నిర్వహించారు. గత రాత్రి మూడు గ్రామాల చెన్నకేశవ స్వాములు బంగారమ్మ గుడి వద్దకు చేరి అక్కడ నుండి ప్రతిష్ఠ శిలలను భారీ ఊరేగింపుగా పోతురాజు మిట్ట వద్దకు చేరుకుని ఉదయం శిలలను ప్రతిష్టించారు. మంగల వాయిద్యాలు నడుమ స్వామివారికి వడపప్పు, పానకం, పొంగలి తీసుకువచ్చారు. చెన్నకేశవ స్వాములకు గ్రామ పోతురాజు, కత్తి సేవకులు, వీరతాళ్ళు వేసుకుంటూ ఉగ్రరూపం చూపారు. భక్తుల స్వామి నామస్మరణతో శాంతించారు. గొట్టిముక్కల వారి పోతురాజు కథ భక్తులను అలరించింది. భక్తులు, ప్రజలు భారీగా పాల్గొని స్వామి వారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ప్రతిష్ఠ కార్యక్రమం ఆద్యంతం గ్రామదేవతల వారసత్వ ధర్మకర్త దివి లింగయ్యనాయుడు, పిడికిటి వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో జరిగింది. కార్యక్రమంలో మంగపాటి కష్ణయ్య, మాదాల మాల్యాద్రి, తొట్టెంపూడి వేణు గోపాల్, పల్నాటి చెన్నయ్య, కగొట్టిముక్కల గోవర్ధన్, గుబ్బరబోయిన రామరాజు, పంది మాల్యాద్రి, విష్ణు స్వామి, రాధయ్య, ఎం. హరి, ఆర్. రాజు, నరేష్, రమేష్, శివకష్ణ, శ్రీనివాసులు, వెంకయ్య, కష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

వన సమారాధనను అడ్డుకోవడం ద్రోహం

ప్రజాశక్తి-కందుకూరు

ఆర్యవైశ్యులు కార్తీక మాసంలో నిర్వహించుకునే వన సమారాధనను మాజీ మంత్రి, ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్ అడ్డుకోవడం ద్రోహం అని కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం అధ్యక్షులు మోదడుగు వెంకటేశ్వర్లు ధ్వజమెత్తారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా విజయవాడలోప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధనను నిర్వహించుకోవడానికి అన్ని ఏర్పాట్లు పూర్తవుతున్న సమయంలో వన సమారాధనను అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య అని వెంకటేశ్వర్లు అన్నారు. వెల్లంపల్లి శ్రీనివాస్ నిర్వహించిన కార్తీక వన సమారాధనకు జనం సరిగా రాకపోవడంతో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నిర్వహించే న సమారాధనకు కు జనం విపరీతంగా వస్తారని తెలుసుకొని కార్యక్రమాన్ని జరగనివ్వకుండా చేయడం మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. ఇదేమిటని వెల్లంపల్లి ని ప్రశ్నించగా చంద్రబాబు నాయుడు ఆర్యవైశ్యులకు ఏమి చేయలేదని నిందించడం సరికాదని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఉన్నప్పుడు ఆర్యవైశ్యులకు ఎంతో మేలు చేశారని అన్నారు. ఆర్యవైశ్యులను ఐదు సంవత్సరాలు మంత్రిగా కొనసాగించిన ఘనతచంద్రబాబు దేనిని అన్నారు. ఆర్యవైశ్య కుల పెద్ద మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్యకు నివాళులు అర్పించలేని స్థితిలో మీ నాయకుడు ఉన్నాడని అన్నారు. ఆర్యవైశ్యులపై రాష్ట్రంలో దాడులు జరుగుతుంటే కనీసం పరామర్శించలేని స్థితిలో మీరు ఉన్నారని అన్నారు.వీటిపై మేము చర్చకు సిద్ధమని పిలుపునిచ్చాము. మీకు ధైర్యం ఉంటే ఈ చర్చలో పాల్గొనాలని అన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాన్ని అడ్డుకొనిన నీవు ఆర్యవైశ్య ద్రోహిగా చరిత్రలో మిగిలిపోతావు అని అన్నారు.

విద్యార్థులకు ఆంగ్ల బోధన అవసరం

ప్రజాశక్తి-బిట్రగుంట

విద్యార్థులకు ఆంగ్ల బోధన చాలా అవసరం అని విశ్వనాథ రావు పేట సర్పంచ్ గండూరి మంజుల పేర్కొన్నారు. బోగోలు మండలం విశ్వనాథ రావు పేట పంచాయతీ, ఇబ్రహీంపేట బజార్

సెంటర్లో ఉన్న పద్మజ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చిరుతోటి డానియేల్, విజయలక్ష్మి నూతనంగా ప్రారంభిస్తున్న ట్యూషన్ స్పోకెన్ ఇంగ్లీష్ సెంటర్ ప్రారంభించారు. కార్యక్రమంలో కొప్పోలు జోసఫ్, చిరుతోటి కృపారావు, చిరుతోటి అజయ్‌కుమార్, పెద్దన్న, శివకోటయ్య, సుజన్, పద్మావతి, అమర్‌నాథ్, కొప్పల్ విజయ్, నూతన ఆధ్యాపక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ చైర్మన్ ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-సీతారామపురం

మారంరెడ్డి పల్లి పిఎసిఎస్ చైర్మన్‌గా సింగారెడ్డి పల్లి మాజీ ఎంపిటిసి గోరంట్ల తిరుపాలు శనివారం స్థానిక సొసైటీ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. డైరెక్టర్లుగా గుండ్లపల్లి తిరుపాలు, తలసాని రమణయ్యలు ఉన్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సొసైటీ అధ్యక్షుడు గోరంట్ల తిరుపాలు మాట్లాడుతూ మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్ రెడ్డి, ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆదేశాలను అనుసరిస్తూ మండలంలోని పెద్దల సూచనలను పాటిస్తూ రైతాంగానికి ప్రభుత్వం నుండి తగిన సేవలను చేస్తానన్నారు. అత్యంత వెనుకబడిన మెట్ట ప్రాంతమైన సీతారామపురం మండలంలోని రైతుల అభివృద్ధికి దోహదపడతానని రైతుల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తానన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ చింతం రెడ్డి సుబ్బారెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ మాబయ్య, సొసైటీ సిఇఒ శ్రీనివాసులు, సింగారెడ్డిపల్లి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

నాదెండ్ల మనోహర్‌ను కలిసిన గునుకుల కిషోర్

ప్రజాశక్తి నెల్లూరు అర్బన్

జనసేన పార్టీ పీఏసీ కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ గారిని జనసేన పార్టీ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ మంగళగిరి కార్యాలయం లో మర్యాద పుర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు రాజకీయ అంశాల గురించి చర్చించారు. పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరిని కూడా పార్టీ అధిష్టానం గుర్తిస్తుంది. పవన్ కళ్యాణ్ దష్టిలో అందరూ ఉన్నారు.కార్యక్రమాలు అందరూ కార్యకర్తలను కలుపుకొని చేయవలసిందిగా పిలుపునిచ్చారు.జనసేన పార్టీ, తెలుగుదేశం ఉమ్మడి కార్యాచరణ ను ముందుకు తీసికెళ్ళి ప్రజా ప్రభుత్వం సాధించే విధంగా అందరూ కషి చేయాలని పిలుపునిచ్చారు.

రైతులకు సూచనలు

ప్రజాశక్తి-కలువాయి: మండలంలో పనిచేసే అందరూ విఏఏలో హెడ్ క్వార్టర్‌లో ఉండి రైతులకు తగు సూచనలు సలహాలు ఇవ్వాలని మండల వ్యవసాయాధికారి తెలిపారు. మండల కేంద్రమైన మండల వ్యవసాయ అధికారి వారి కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రానున్న ఐదు రోజుల్లో బే ఆఫ్ బెంగాల్ లో ఏర్పడినటువంటి వాయుగుండం తుపాన్‌గా మారి నెల్లూరు నుంచి బాపట్ల మధ్యలో తీరం దాటే అవకాశం ఉందన్నారు. కావున రైతు సోదరులు నారుమళ్ల యజమాన్యంలో భాగంగా అవిగడ్డలు కొట్టుకొని నీళ్ళు నిల్వ ఉండకుండా ఏర్పాటు చేసుకోవాలన్నారు. అదేవిధంగా నారుమళ్ల వేయాలనుకునే రైతులు వారం రోజులైన తర్వాత నారులు పోసుకోవాలని తెలియజేశారు. డ్రమ్స్ లీడర్‌తో వేసే రైతులు కూడా ఐదు రోజులు ఆగి వేసుకోవాలని తెలియ జే శారు. రైతులు తుపాను పోయిన తర్వాత విత్త నం విచ్చేటప్పుడు తప్పనిసరిగా సిలింద్ర విత్తన శుద్ధి చేసుకుని విత్తుకోవాలని తెలియజేశారు.

నూతన దంపతులకు ఆశీర్వాదం

ప్రజాశక్తి-కందుకూరు: పట్టణంలోని పామూరు రోడ్డులో వెంగమాంబ ఫంక్షన్ హాల్‌లో జరిగిన గౌతమ్, దేవినవ్య నిశ్చితార్థ వేడుకకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు హాజరయ్యారు. వెంటనే నూతన వధూవరులను ఆశీర్వదించారు.

ప్రత్యేక పారిశుధ్య పనులు

ప్రజాశక్తి-విడవలూరు: జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు తుపానుల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మండలంలోని అన్ని పంచాయతీలలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహిం చడం జరుగుతుందని ఎంపీడీఓ ఇఒపిఆర్‌డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 1 నుంచి 15వ తేదీ వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు ప్రతి రోజూ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో తాగునీటి వనరుల కలుషితం కాకుండా చూడటం స్వచ్ఛమైన తాగునీరు సరఫరా అయ్యేటట్టు చూడడం, దోమల నివారణకు చర్యలు తీసుకోవడం, అంటువ్యాధులు ప్రబలకుండా చూడడం వంటి కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమ నిర్వహణ కార్యక్రమాన్ని మండల స్థాయి అధికారులు పర్యవేక్షిస్తారని తెలిపారు.

రైతులకు పట్టాలు మంజూరు

ప్రజాశక్తి-కలువాయి: మండలంకేంద్రమైన మండల రెవెన్యూ అధికారి కార్యాలయంలో స్థానిక తహశీల్దార్ స్వర్ణ రైతులకు పట్టాలు మంజూరయ్యాయని తెలిపారు. ఈసంద ర్భంగా ఆమె మాట్లాడుతూ 2003 సంవత్సరం నుంచి 20 సంవత్సరములు సాగుబడి చేసుకుంటూ ఉన్నటువంటి రైతులకు భూమి అమ్ముకునే హక్కు కల్పిస్తూ మండలంలో 15 గ్రామాలలో 650 మంది రైతులకు పట్టాలు ముంజరయ్యాయని ఈనెల నాలుగో తారీఖున సోమవారం నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి స్థానిక ఉమామహేశ్వరి కళ్యాణ మండపంలో సోమవారం ఉదయం 10 గంటలకు మంజూరు చేయబడుతుందని తెలిపారు. మండలంలోని రైతులు పాల్గొనాలని తెలిపారు.

ఎంపి ఆదాలకు ప్రసాదాలు అందజేత

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్: మండలంలోని వేదగిరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి పవిత్రోత్సవముల సందర్భంగా నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డికి స్వామి వారి తీర్థ ప్రసాదాలు, పవిత్రాలను అందించారు. శనివారం సాయంత్రం ఎంపి ఆదాల కార్యాలయంలో వేదగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ వేమిరెడ్డి సురేంద్రరెడ్డి, దేవస్థానం కార్యనిర్వహణ అధికారి గిరికష్ణ దేవస్థానం ప్రధాన అర్చకులు భాస్కరా చార్యులు స్వామివారి తీర్థ ప్రసాదాలు, పవిత్రా లను ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డికి అందించారు.కార్యక్రమంలో వైసిపి నాయకులు స్వర్ణ వెంకయ్య, మల్లు సుధాకర్ రెడ్డి, వేలూరు శ్రీధర్ రెడ్డి, వేలూరు శివ సునీల్ రెడ్డి పాల్గొన్నారు.

పలు దేవాలయాల్లో పూజలు

ప్రజాశక్తి-కలువాయి: మండలంలోని కుల్లూరు గ్రామంలో వైసిపి రాష్ట్ర నాయకులు మాదాసు గంగాధరం కార్తీక మాసంను పురస్కరించుకొని పోలేరమ్మ, అంకమ్మ, అచ్యుత స్వామి దేవాలయాల్లో పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన స్వామి వార్ల తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం కుల్లూరు భక్తుల సహకారాలతో నిర్మిస్తున్న గ్రామ దేవత పోలేరమ్మ గుడి నిర్మాణం పనులను పరిశీలించారు.

నేడు ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీ రవీంద్ర ఆధ్వర్యంలో వివిధ రకాల ప్రతిభావంతులకు (వికలాంగులకు) ఆటల పోటీలు, సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. పై పోటీలలో గెలుపొందిన వారికి పాల్గొన్న వారికి వివిధ రకాల బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ ఆడ/మగ వివిధ రకాల వికలాం గులను పొదుపు సంఘాలలో చేర్చి వారిని ఆర్థిక పరంగా బలోపేతం చేయడం లో మా సిబ్బంది అండగా ఉంటుందన్నారు. టైలరింగ్, కంప్యూటర్ లలో శిక్షణ పొంది జీవనోపాధి పొందాలని అందరికీ భరోసా ఇవ్వడం జరిగిందన్నారు.వివిధ ప్రతిభావంతుల నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎజ్దానీ మాట్లాడుతూ మా ఎదుగుదలకు ఎంతో కషి చేస్తున్న సిబ్బందికి ధన్యవాదాలు తెలియచేశారు, పై